## ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డిని సన్మానించిన జడ్పీటిసి


నవీన్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**కడ్తాల్, జూన్ 13 ప్రభాతవార్త :** ఉమ్మడి పాలమూరు స్థానిక ఎమ్మెల్యే ఉప ఎన్నికల్లో నవీన్‌రెడ్డి విజ యం సాధించిన సందర్భంగా గురువారం ఆయన ప్రమాణ స్వీకారం అనంతరం గ్రామీణ అభివృద్ధి స్టాండింగ్ కమిటి జిల్లా సభ్యులు కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్, స్థానిక నాయకులతో కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, రైతు కో ఆర్డినేటర్ జోగు వీరయ్య, ఎంపిటిసిలు లచ్చిరామ్ నాయకులు, గోపాల్, ప్రియా రమేష్, మంజుల చంద్రమౌళి, మాజీ సర్పంచ్ సు లోచన సాయిలు, నాయకులు చందు, శివరాం, జైపాల్ నాయకులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త


## ధార్ దొంగలతో జాగ్రత్త : సిఐ సత్యనారాయణ

**ఇబ్రహీంపట్నం, జూన్ 13. ప్రభాతవార్త:** ధార్ అనే భయంకరమైన దొంగలు హైదరాబాద్ నగర శివార్లల్లో తిరుగుతున్నారని సమాచారం అందినట్లు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇబ్రహీంపట్నం సిఐ సత్యనారాయణ తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌కి చెందిన ఐదుగురు వ్యక్తులు ముఠాగా ఏర్పడి దానికి ధార్ పేరు పెట్టుకోని హైదరాబాద్, రాచకోండ పరిసర ప్రాంతాల్లో రెక్కి నిర్వహించి తాళం వేసి ఉన్న ఇండ్లు, అపార్ట్‌మెంట్లు, విల్లాలు, గేటెడ్ కమ్యూనిటీలను టార్గెట్ చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు వివరించారు. పగలు షేరింగ్ ఆటోల్లో తారుగుతూ పరిశీలించి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు. మెయిన్ డోర్ కోట్టి ఇంట్లోవారిని కొట్టి, అవసరమైతే చంపి ఇంట్లోని బంగారం, డబ్బులు ఎత్తుకెళ్తున్నారని చెప్పారు. పరిసర ప్రాంతాల్లో ఎవరైన వ్యక్తులు అనుమానంగా కనిపిస్తే, రాత్రి సమయాల్లో డోర్ కొట్టినా వెంటనే డయల్ 100కు ఫోన్‌ద్వార సమాచారం అందిచాలని తెలిపారు. లేదా ఇబ్రహీంపట్నం పోలీస్ అధికారులకు ఫోన్ 8712662361, 8712662419కు సంప్రదించాలని తెలిపారు.


శామీర్‌పేటలో పలు అభివృద్ధి పనుల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, ఎంపిటిసి డి.సాయిబాబు, స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి

## శామీర్‌పేటలో అభివృద్ధి పనుల నిర్మాణాలకు భూమి పూజ.. ఎంపిపి

**శామీర్‌పేట, జూన్ 13, ప్రభాతవార్త** శామీర్‌పేటలో పలు అభివృద్ధి పనుల నిర్మాణాలకు శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, శామీర్‌పేట ఎంపిటిసి డి.సాయిబాబులు భూమి పూజ చేశారు. గురువారం శామీర్‌పేట గ్రామంలోని సిసి రోడ్ల నిర్మాణాలకు, ప్రాథమిక పాఠశాల మరమ్మతులకు, అంగన్‌వాడి కేంద్రం మరమ్మతు పనులకు వారు పాల్గొని శంకు స్థాపనలు చేశారు. సుమారు 8లక్షల 30వేలరూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి ముజీబ్, శామీర్‌పేట గ్రామ స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి మౌనిక, సొసైటీ వైస్‌చైర్మన్ ఎం,ఐలయ్యయాదవ్, డైరక్టర్ వి.భూమిరెడ్డి, నాయకులు దాసరి బాబు, మాజీ వార్డు సభ్యుడు ఉప్పలయ్య, జ్యోతి, సరిత, నిర్మల,శేఖర్, రవి,శ్రీను, చిన్న బాబు, పెద్ద బాబు, సాయి, డేవిడ్, రమేశ్, కృష్ణ, ప్రైమరీ స్కూల్ టీచర్లు, అంగన్‌వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ వద్ద ఆశవర్కర్ల ధర్నా
### మద్దతు పలికిన సిఐటియు నాయకులు


మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఆశవర్కర్లు ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని ధర్నా చేసిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 13, ప్రభాతవార్త**
ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ గేట్ ముందు ధర్నా నిర్వహించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద జిల్లాలోని ఆశవర్కర్లు ధర్నా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించటానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆశవర్కర్లను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వీరికి జిల్లా సిఐటియు నాయకులు ఎర్ర అశోక్, ఉన్నికృష్ణన్, లింగస్వామి, ఆశకార్యకర్తల సంఘం జిల్లా కార్యదర్శి రేవతి, కళ్యాణి, పలువురు ఆశావర్కర్లు పాల్గొన్నారు. ఆ తరువాత కలెక్టరేట్‌లో డిఎం అండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాథస్వామిని కలిసి ప్రభుత్వం ఆశవర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు నాయకులు, ఆశవర్కర్ల నాయకురాలులు వినతిపత్రాన్ని అందజేశారు.

## ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి : మున్సిపాలిటీ చైర్‌పర్సన్


తహసీల్దార్ కార్యాలయం రోడ్డులో అండర్ డ్రైనేజిని క్లియర్ చేయిస్తున్న మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతిచందు

**ఇబ్రహీంపట్నం, జూన్ 13. ప్రభాతవార్త:** వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సత్వర చర్యలు తీసుకోవాలని ఇబ్రహీం పట్నం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతిచందు మున్సిపాలిటీ అధికారులను ఆదేశించారు. గురువారం భారీ వర్షంతో రోడ్లు నీటీతో నిండిపోవడంతో కమీషనర్ రవీంద్రసాగర్‌తో కలిసి పరిష్కార చర్యలు తీసుకున్నారు. కాగా ప్రతి వర్షానికి ఈ సమస్య తలెత్తుతుందని ఎమ్మె ల్యేతో చర్చించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ప్రజలకు తెలిపారు.

### అమ్మ ఆదర్శ కమీటీలతో పాఠశాలల అభివృద్ధి

పాఠశాలల అభివృ ద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో అవసరమని అందుకోసం అమ్మ ఆదర్శ కమిటీలు కీలకంగా పనిచేస్తాయని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఛైర్‌పర్సెన్ కప్పరి స్రవంతిచందు అన్నారు. ఈ కమీటీల ద్వార పాఠశాలల రూపురేఖలను మార్చే దిశగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం హర్షణీయమన్నారు. గురువారం స్థానిక ఇబ్రహీంపట్నం ప్రభుత్వ బాలుర పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, ఎకరూప దుస్తులను విద్యార్థులకు అందజేసారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో చదవాలని..ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన అధ్యపకులచే భోదన అందిస్తున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, అమ్మ ఆదర్శ కమీటీ పాఠశాల ఛైర్మెన్ మాంఖాల అనురాధ, సీనియర్ అధ్యాపకులు పోగాకు సురేష్, చంద్రశేఖర్, ఆనంద్, సరిత తదితరులున్నారు.

# తెలంగాణ అటవీ భూమిలో కన్నాడిగులు కబ్జా

**అటవీశాఖ అధికారులు అవినితీకి పాల్పడ్డారని ఆరోపణలు**
**ఇరు రాష్ట్రాల అధికారుల సమన్వయ లోపంతో తీరని భూ సమస్య**
**200 ఎకరాలు ప్రభుత్వ భూమి కన్నాడిగుల చెరలో..**
**యేళ్లు గడుస్తున్నా కన్నాడిగుల కబ్జా నుండి విముక్తి ఎన్నడో..?**


మాట్లాడుతున్న గిరిజన రైతులు

**బషీరాబాద్, జూన్ 13,ప్రభాతవార్త:** తెలంగాణ కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ప్రతి ఏడాది భూ వివాదం తారస్థాయికి చేరుతుంది.ఇరు రాష్ట్రాల అధికారుల సమన్వయ లోపంతో తెలంగాణ అటవీ భూమి అన్యక్రాంతం అవుతుందని తెలంగాణకు చెందిన గిరిజన రైతులు పేర్కొన్నారు.పూర్తి వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల పరిధిలోని మైల్వార్ రిజర్వ్ ఫారెస్ట్‌కు చెందిన 500 ఎకరాలు అటవీ భూమి ఉందని అన్నారు.అధికారుల నిర్లక్ష్యం వల్ల కర్ణాటకకు చెందిన రైతులు అటవీ భూమిలో పెంచిన చెట్లను నరికి 200 ఎకరాల వరకు కబ్జా చేసి పంటలు సాగు చేస్తున్నారని తెలంగాణకు చెందిన గిరిజన రైతులు తెలిపారు.గురువారం ఉదయం కర్ణాటక రైతులు అటవీ భూమిలో విత్తనాలు విత్తుతున్న విషయం తెలుసుకున్న ఇస్మాయిల్ పూర్ రైతులు కర్ణాటకకు చెందిన రైతులను అడ్డుకోవటంతో ఇరు రాష్ట్రాల రైతుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అక్కడే ఉన్న స్థానిక రైతులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించటంతో అటవీశాఖ ఇంచార్జీ ఎస్ఐ ఫిర్యానాయక్ తన సిబ్బందితో కలిసి సమస్యగల ప్రదేశాన్ని చేరుకొని అక్రమంగా విత్తనాలు నాటుతున్న వారిని అడ్డుకున్నారు.

**సూర్యనాయక్ :** అటవీశాఖ మంత్రిగా చంద్రశేఖర్ ఉన్న సమయంలో రోడ్డుకు ఒక వైపు అటవీ భూమిలో మొక్కలు నాటి అటవీ ఏర్పాటుకు సహకరించాలని కోరటంతో అప్పటి పూర్వికులు ఈ భూమిని అటవీశాఖకు అప్పగించినట్లు తెలిపారు. నాటి నుండి నేటి వరకు ఈ భూమిలో పంటసాగు చేయలేదన్నారు.ఈ క్రమంలో కర్ణాటక రాష్ట్రం పసులోది తాండ,గోప్యా నాయక్ తాండకు చెందిన కొంతమంది రైతులు అటవీశాఖ అధికారులకు పెద్ద మొత్తంలో లంచాలు ఇచ్చి వందల ఎకరాలు కబ్జాలు చేస్తున్నారని అన్నారు.అడ్డుకోవటానికి వచ్చిన వారిపై మహిళలు భౌతిక దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు.లంచాలు తీసుకున్న ఎఫ్అర్‌వో, ఎస్ఐ పై ఉన్నత అధికారులు విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలన్నారు.అటవీ భూమి అన్యక్రాంతం కాకుండ ఉన్నత అధికారులు స్పందించి సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు.

**రతన్‌సింగ్ :** సరిహద్దు సమస్య గత 10 సంవత్సరాల నుండి కొనసాగుతుంది.ఈ విషయం ఏ అధికారి దృష్టికి తీసుకెళ్ళిన సమస్య తీర్చడం లేదని అన్నారు.గురువారం 100 ఎకరాల వరకు అటవీ భూమి దున్ని మొక్కలు నాటే ప్రయత్నం చేయగా కర్ణాటకకు చెందిన కొంతమంది వీరిపై భౌతిక దాడులకు పాల్పడినట్లు తెలిపారు.అటవీ భూమి అన్యక్రాంతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

**నారాయణ :** ఇరు రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలో ఉంది కాబటి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాపై దృష్టి పెట్టి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. గతంలో బషీరాబాద్ మండల తహశీల్దార్ గా విధులు నిర్వహించిన షౌకత్ అలీ సరిహద్దుల ఏర్పాటుకు కృషి చేశారని తెలిపారు.

**ఫారెస్ట్ ఎస్ఐ.ఫిర్యానాయక్ :** ఇరు రాష్ట్రాల మధ్య సరిహద్దు సమస్య ఉందని ఈ విషయాన్ని ఉన్నత అధికారు దృష్టికి తీసుకెళ్ళినట్లు ఫారెస్ట్ ఎస్ఐ తెలిపారు.నిబంధనలు ఉల్లంఘించిన 8మంది కర్ణాటక రైతులపై కేసులు నమోదు చేశామన్నారు.కబ్జాలో ఉన్న రైతుల నుండి పట్టా పాసుపుస్తకాల ఆధారాలు తీసుకొని విచారణ నిర్వహిస్తున్నామన్నారు.దీనిపై ఉన్నత అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి,తెలంగాణ అటవీ భూమిని రక్షిస్తామన్నారు.


పుస్తకాలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ కౌన్సిలర్

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

**కొడంగల్,జూన్ 13ప్రభాతవార్త** కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు పాతకొడంగల్ తండా ప్రాథమిక పాఠశాలలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు,అంగన్‌వాడీ చిన్నారులకు పలకలను పంపిణీ చేశారు.గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని,అందులో భాగంగా విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.నెలరోజుల ముందే అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో సకల వసతులతో పాఠశాలల ఆధునీకరణ చేపట్టి ప్రతి పాఠశాలలో గ్రీన్ చాక్బోర్డ్,ఫ్యాన్‌లు,విద్యుత్,త్రాగునీరు తదితర వసతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమన్నారు.కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ రాజు,హన్మానాయక్,అంగన్‌వాడీ టీచర్ రమాదేవి,హెల్పర్ మోతిభాయి తదితరులు పాల్గొన్నారు.


అధికారికి వినతిపత్రం అందజేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

## కార్పోరేట్ స్కూళ్ల ఫీజుల దోపిడిని అరికట్టాలి
### అధికారులకు ప్రజా సంఘాల నేతల వినతి

**తాండూరు, జూన్ 13, ప్రభాతవార్త :** కార్పోరేట్ స్కూళ్లలో ఫీజుల దోపిడిని అరికట్టాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ హక్కుల పోరాట సంఘం నాయకులు కొత్తూరు చంద్రయ్య, ప్రజా సంఘాల నాయకులు తాండూరు మండల విద్యావనరుల కేంద్రంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాండూరు పట్టణంలో శ్రీ చైతన్య, నారాయణ, సెంట్ మార్క్స్ ఇంటర్నేషనల్ స్కూల్ తదితర కార్పోరేట్ స్కూళ్లలో ఫీజుల దోపిడికి పాల్పడుతున్నారని ఆరోపించారు. జిల్లాలో డీఎఫ్ఆర్సీ కమిటీ నిబంధనల మేరకు ఫీజులు వసూళు చేపట్టాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా కార్పోరేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులు వసూళు చేపడుతున్నారని అన్నారు. కార్పోరేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులు వసూళ్లు చేపడుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అధికారులు వెంటనే స్పందించి అక్రమ దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు. రవికుమార్ తదితరులు ఉన్నారు.

## మొయినాబాద్ మండలంలో సర్వసభ్య సమావేశం

**పదవుల కాలం తీరుతున్న తీరని ప్రజా సమస్యలు**
**అసహనం వ్యక్తం చేసిన ఎంపిటిసిలు**



సమావేశంలో సమస్యలపై విద్యుత్ అధికారులను నిలదీస్తున్న రెడ్డిపల్లి ఎంపిటిసి మొగ్ర శ్రీనివాస్

**మొయినాబాద్,జూన్ 13, ప్రభాత వార్త:** మొయినాబాద్ మండలం ఎంపిటిసిలు గురువారం మండలంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి నక్షత్రం జెవంత్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మొయినాబాద్ మండలంలోని ఎంపిటిసిలు కార్యదర్శులు సంబంధిత మండలస్థాయి అధికారులు ఎంపిడివో సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్వసభ్య సమావేశంలో ఎంపిటిసిలకు చివరి సర్వసభ్య సమావేశం కావడంతో వచ్చే నెల జూలై మూడవ తేదీన ఎంపిటిసిల పదవికాలం ముగినుంది. పూర్తిగా సర్వసభ్య సమావేశం అంతా విదు య్‌త్ సమస్యలపై విషన్ భగీరథ ప్రజలకు సమస్యలు ఏర్పడినప్పుడు మండలం అధికారులు ముఖ్యంగా విద్యుత్ అధికారులు ఎన్నిసార్లు విన్నవించినా పెడచెవిన పెట్టడం ఫోను చేసినా పట్టించుకోకపోవడంపై పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల ఎంపిటిసిలు మాట్లాడుతూ ఏళ్ల తరబడి ప్రజలు మమ్మల్ని గెలిపించి ప్రజాసమస్యలు తీర్చమని మమ్మల్ని ఇక్కడికి పంపించారని విన్నవించిన ప్రజా సమస్యలు యథావిధిగా ఉన్నాయని తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. గ్రామాలలో విద్యుత్ సమస్యలు నిత్యం ప్రజలు లేవగానే సమస్యలతో ప్రజా నాయకులమైన మా ఇంటి ముందు నిలబడతారని అధికారులు ఎప్పుడో ఓ మారు చుట్టం చూపుగా వచ్చి పోతారని గ్రామాలకు నిత్యం ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సింది. ప్రజల చేత ఎన్ను కోబడిన మేం మాత్రమేనని కానీ ఎప్పటినుంచో లేవనెత్తుతున్నటువంటి గ్రామాల సమ స్యలు రోడ్లు శ్రీరాంనగర్ రోడ్డు వరంగల్ నుంచి వెంకటాపూర్ వరకు అధ్వానంగా రోడ్డు దుస్థితి ఘోరంగా ఉందని ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఎంపిటిసిలు అసహనాన్ని వ్యక్తం చేశారు. గ్రామాలలో మిషన్ భగీరథ నీళ్ల సమస్యలు కొన్ని గ్రామాల్లో అలాగు ఉన్నాయని తెలియజేశారు. గ్రామాల చుట్టుపక్కల ఫామ్‌హౌజ్‌ల పేర్లతో కుంటలను చెరువులను కబ్జాలు చేసి రోడ్డువేసుకుని ఆఫామ్ హౌస్‌లకు రోడ్లు పగలగొట్టి విషన్ భగీరథ మెయిన్ లైన్ పైపు నుంచి కనెక్షన్ వస్తే ఇప్పటివరకు ఎవరు పట్టించు కోలేదని ఎన్నిమార్లు నేను ఈ సమస్యను లేవనెత్తిన పట్టించుకోవడంలేదని చిన్న మంగళారం ఎంపిటిసి బట్టు మల్లేశం అన్నారు. రెండు సంవత్సరాలుగా విద్యుత్ సమస్యలను తమరితో అధికారులకు విన్నవిస్తున్న ఎలాంటి సమస్య పరిష్కార మార్గం ఇప్పటివరకు చూపలేదని రెడ్డిపల్లి ఎంపిటిసి మొర శ్రీనివాస్ అన్నారు. గ్రామాలలో చెరువులను కుంటలను కబ్జాలు చేసుకుంటూ కాలువల ను వాగుల ను కబ్జాలు చేస్తూ నిర్మాణాలు చేపడుతుంటే ఇరిగేషన్ డిపార్మెంట్ మాత్రం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని చిలుకూరు గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 457లో ప్రభుత్వ భూమి నుంచి నగరానికి చెందినటువంటి ఓ వ్యక్తి ఫామ్ హౌస్ నిర్మించి దానికి ప్రభుత్వ భూములు నుంచి రోడ్డు వేసుకుని పోతే ఇప్పటి వరకు ఎవరు పట్టించుకోలేదని మరో ఎంపిటిసి అన్నారు. ప్రజాప్రనిధులు ప్రజలు లేవనెత్తినటువంటి సమస్యలకు సంబంధిత అధికారులు పరష్కార మార్గం చూపాలని ఎంపిపి నక్షత్రం జెవంత్ అధ్యక్షతన కోరారు. ఎంపిడివో సంధ్య మండలంలోన ఎంపిటిసిలు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



జీనోమ్‌వ్యాలీలోని బిఇని సందర్శించి సైంటిటిస్ట్‌లతో ట్రైనీ ఐఏఎస్ అధికారుల బృందం

## కలెక్టరేట్‌ను, జీనోమ్‌వ్యాలీని సందర్శించిన ట్రైనీ ఐఏఎస్‌లు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 13, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌ను, తుర్కపల్లి సమీపంలోని జీనోమ్‌వ్యాలీలోని బయోలాజికల్ ఈ లిమిటెడ్‌ను ట్రైనీ ఐఏఎస్ అధికారుల బృందం సందర్శించింది. తెలంగాణ రాష్ట్రంకు కేటాయించబడిన 2023బ్యాచ్‌కు చెందిన ఏడు మంది ట్రైనీ ఐఏఎస్‌లకు శిక్షణలో భాగంగ డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి ఇన్‌స్టూట్ డైరక్టర్ జనరల్ డాక్టర్ శశాంక్‌గోయల్ ఆదేశాల మేరకు జీనోమ్‌వ్యాలీని, కలెక్టరేట్‌ను వారు సందర్శించారు. గురువారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట సమీపంలోని జీనోమ్ వ్యాలీని సందర్శించి బయోలాజికల్ ఈ లిమిటెడ్ సెజ్ యూనిట్‌కు సంబంధించిన సైంటిటిస్టులను వివిధ రకాల వ్యాక్సిన్‌ల తయారు విధానం గురించి ట్రైనీ ఐఏఎస్‌లు అడిగి తెలుసుకున్నారు. ఇండియన్ మెడికల్ సైన్స్ ప్రమాణాలకు అనుగుణంగ నాణ్యతతో కూడిన వ్యాక్సిన్‌లను అందజేస్తున్నందుకు సైంటిటిస్టులకు వారు అభినందనలు తెలిపారు. ఆ తరువాత మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌ను ట్రైనీ ఐఏఎస్‌లు సందర్శించారు. కలెక్టరేట్‌లో వారు జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను కలిశారు. వారికి జిల్లా పరిపాలన వివిధ పాలన అంశాలకు సంబంధించిన విషయాలను ట్రైనీ ఐఏఎస్‌లకు జిల్లా కలెక్టర్ వివరించారు. ఆ తరువాత అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్యను వారు మర్యాదపూర్వకంగ కలిశారు. ఈ కార్యక్రమంలో మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి నోడల్ అధికారి డాక్టర్ శ్రీనివాస్, ఇండస్ట్రీస్ ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ వెంకట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డికి ఘన స్వాగతం



ఎమ్మెల్సీని సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే, తదితరులు

**షాద్‌నగర్, జూన్ 13, (ప్రభాతవార్త) :** మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి గురువారం శాసనమండలిలో ప్రమాణస్వీకారం చేసిన అనంతరం మొదటి సారిగా షాద్‌నగర్‌కు రావడంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆయనకు ఘన స్వాగతం పలికారు. షాద్‌నగర్ పట్టణ ముఖ్యకూడలీలో గజమాలతో సన్మానించి టపాసులు పెల్చుతూ నృత్యాలు చేస్తూ బీఆర్ఎస్ నాయకులు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యకూడలీలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించి నాయకులతో కలిసి పట్టణ పురవీధుల్లో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తు అభిమానులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం షాద్‌నగర్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాయలంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇలాకాలో బీఆర్ఎస్ తడాఖా చూపడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు రాంబల్‌నాయక్, తెలంగాణ సహకార సంఘం మాజీ ఛైర్మన్ రాజావరప్రసాద్, మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత
### మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి


విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

**కొడంగల్,జూన్ 13ప్రభాతవార్త** విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నదని అందులో భాగంగా విద్యా సంవత్సరం ప్రారంభానికే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,దుస్తులు అందించడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే,రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మెన్,బాలాజీ కేజీ హైస్కూల్ కరస్పాండెంట్ గురునాథ్‌రెడ్డి అన్నారు.గురువారం స్థానిక బాలాజీ కేజీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని,అందులో భాగంగా విద్యాశాఖపై ప్రత్యేక సమీక్షలు నిర్వ హిస్తు త్వరలోనే విదాయ కమీషన్‌ను ఏర్పాటు చేసేందుకు కృషి చేయడం జరుగు తుందన్నారు.మరో పక్క గతంలో ఏన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం విద్యా ర్థుల విద్యాభివృద్ధికి ఎలాంటి అలంకం కలుగకుండా విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందించడం జరుగుతుందన్నారు.మరోపక్క కొడంగల్‌లో విద్యాలయాల నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి రూ.73.45 కోట్లు మంజూరీ చేయడం హర్షణీయమన్నారు.అంతేగాక విద్యార్థులకు రానున్న రోజుల్లో సన్నబియ్యం భోజనం అందించడం జరుగుతుం దన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు.అనంతరం పాఠశాలలో మాజీ ఎమ్మెల్యే, పాఠశాల కరస్పాండెంట్ గురునాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ఎంఈఓ రాంరెడ్డి,పాఠశాల జాయింట్ సెక్రటరీ లోకూర్తి జయతీర్థాచారీ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రంజిత్‌రెడ్డి

## పాఠ్య పుస్తకాలు,యూనిఫామ్‌లు అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**చేర్యాల,జూన్13,ప్రభాతవార్త** ప్రయివేటు పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్‌లు అమ్ముతున్న వారిపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆముదాల రంజిత్‌రెడ్డి కోరారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రంజిత్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పట్టణంలో ఉన్న కొన్ని ప్రయివేటు పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు,యూనిఫామ్‌లతో పాటు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆ పాఠశాలలపై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో తాడూరి భరత్‌కుమార్,తుమ్మ నరేష్,అనిల్, వసంత్ తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధులపై ఎంపిడిఓ అవగాహన



సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఓ సురేష్

**న్యాల్‌కల్, జూన్ 13, ప్రభాతవార్త:** వర్షాకాలం ఆరంభం అయినందున అంటు వ్యాధులు సోకే ప్రమాదాలు ఉంటాయని, అందుకు ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంపిడిఓ సురేష్ సూచించారు. గురువారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఐకెపి మహిళలు, ఆశ వర్కర్లు, ఎఎన్ఎంలు, పంచాయితీ కార్యదర్శులతో ఎంపిడిఓ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి ఎంపిడిఓ సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఆరోగ్యంగా ఉండాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంటుందని, అందుకు తగు చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఇందిరా క్రాంతి ఏపిఎం కుమార్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**అల్లాదుర్గం, జూన్ 13, ప్రభాతవార్త:** గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన అల్లాదుర్గం ఐబి చౌరస్తా సమీపంలో 161వ జాతీయ రహదారిపై బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... మండల పరిధిలోని చిల్వర్ గ్రామానికి చెందిన తమ్మల ప్రభాకర్ (60) బుధవారం రాత్రికి ఐబీ చౌరస్తా నుంచి స్వగ్రామమైన చిల్వర్‌కు వెళుతున్న క్రమంలో జాతీయ రహదారిపై రోడ్డు దాటుతున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ప్రభాకర్ తిరిగిరాని లోకాలకు చేరిపోయాడన్నారు.

## తెలుగు పాఠ్య పుస్తకాలు వెనక్కి



మండల విద్యావనరుల కేంద్రంలో వెనక్కి వచ్చిన తెలుగు పాఠ్యపుస్తకాలు

**చిన్నశంకరంపేట,జూన్ 13,ప్రభాతవార్త:** ఇటీవలే ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను పంపిణి చేశారు. ఒకటి నుంచి పదోతరగతి విద్యార్థులకు ఈ పాఠ్యపుస్తకాలను పంపిణి చేశారు. వీటిలో పాఠ్యంశంలో ముందు పేజిలో ఉండే ముందుమాట మార్చకుండా ముద్రించి, పాఠశాలలకు అందించారు. గత ప్రభుత్వ నాయకులు, వారి హోదాలు ఉండటంతో ఉన్నత అధికారుల ఆదేశానుసారం పాఠ్యపుస్తకాలను వెనక్కి తెప్పించినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 1100 తెలుగు పుస్తకాలు వెనక్కి వచ్చినట్లు, ఇంకా కొన్ని రావాల్సి ఉన్నట్లు వారు తెలిపారు.

## వాచ్-ఉమెన్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**చిన్నశంకరంపేట,జూన్ 13,ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట పట్టణ కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో రాత్రి పూట విధులు నిర్వహించడానికి వాచ్-ఉమెన్ పోస్టు ఒకటి ఖాళీగా ఉందని, ఆ పాఠశాల ప్రిన్సిపల్ గీతా గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన మహిళలు దరఖాస్తులను జూన్ 16వ తేది సాయంత్రం 4 గంటల వరకు పాఠశాల కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

## పేరు లేని బోర్డులు ఎందుకు ?



మదూర్ చెరువు కట్టపై ఉన్న బోర్డు, మదూర్-చెన్నాయిపల్లి రహదారిపై రంగుపోయి ఉన్న బోర్డు

**చిన్నశంకరంపేట,జూన్ 13,ప్రభాతవార్త:** గత ప్రభుత్వం ప్రతి గ్రామానికి పంచాయతీ పరిధి ప్రారంభం, పరిధి ముగింపు బోర్డులను ఏర్పాటు చేసింది. లక్షల్లో ఖర్చుచేసి రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ అధికారులతో బోర్డులను ఏర్పాటు చేయించారు. నాణ్యత లోపించిన ఇనుప బోర్డులపై గ్రామం పేర్లు, రెడియం స్టిక్కర్లతో వ్రాయించారు. ప్రస్తుతం వాటిపై పేర్లు కనుమరుగై పోయాయి. అవి వాతంటత అవే పోయాయా, ఆకతాయిలు వాటిని చెరిపివేశారా, లేక నాణ్యత లోపమా అనేది తెలియదు. కాని ప్రస్తుతం వాటిపై పేర్లు తోలగిపోయాయి. మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల పరిధి ప్రారంభంలో ఉన్న బోర్డుల పరిస్థితి ఇలానే ఉంది. అలాగే మదూర్-చెన్నాయిపల్లి రహదారి చెరువు కట్టపై ఆనుకొని చెరువును, రహదారిని ఏ నిధుల నుండి ఎన్ని లక్షలు ఖర్చు చేసి నిర్మించామో ప్రజలకు తెలిసేలా అధికారులు బోర్డులను ఏర్పాటు చేసి ఉంచుతారు. నేడు బోర్డు రంగు పోయి, జంగు వచ్చి, పేర్లు కనబడకుండా పోయాయి. తీయడానికి వస్తే దుండగులు ఎప్పుడో తస్కరించి అమ్ముకునే వారు. ప్రజల సోమ్ము ఖర్చు చేసి ఏర్పాటు చేసి బోర్డుల పరిస్థితి అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.



మాట్లాడుతున్న కేదం లింగమూర్తి

## పేద ప్రజలకు అండగా నిలుస్తున్న బాలక్క

**హుస్నాబాద్,జూన్13,ప్రభాతవార్త** పేద ప్రజలకు బాలక్క అండగా నిలుస్తోందని బాల వికాస వాటర్ ప్లాంట్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు కేదం లింగమూర్తి అన్నారు.గురువారం మండలంలోని మాలపల్లి గ్రామంలో బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా లింగమూర్తి మాట్లాడుతూ బాలక్క బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ ద్వార ఇప్పటికే 600ల వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి ప్రజలకు మంచి నీటిని తక్కువ ధరలకే అందిస్తున్నారని గుర్తు చేశారు.ఈ సంస్థ ద్వార ప్రజలకు మంచినీరు అందలనే ఉద్దేశంతో 75శాతం వరకు సబ్సిడీతో ప్లాంట్‌ల నిర్మాణం చేపడుతున్నట్లు సూచించారు.మిగతా 25శాతంలో ప్రతీ ఇంటి నుండి కొంత మొత్తాన్ని వసూలు చేసుకుని నిర్మాణం పూర్తి చేసుకోవాలన్నారు.రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో గ్రామంలో బోరు వేసేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజరు మధుసూధన్‌రెడ్డి,ఫీల్డ్ ఆఫీసర్ బాబు,సంస్థ ప్రతినిధులు వెన్న రాజు,భిక్యనాయక్‌తో నాటు మాజీ సర్పంచ్‌లు బత్తుల రాజయ్య,బత్తుల మల్లయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా ముళ్ల పొదలు.. ఇబ్బందుల్లో ప్రయాణికులు



రోడ్డుకు అడ్డంగా వేపుగా పెరిగిన చెట్లు పొదలు

**బెజ్జంకి, జూన్ 13, ప్రభాతవార్త :** రోడ్డుకు ఇరువైపుల ఉన్న ముళ్ల చెట్ల కొమ్మల వేపుగా పెరిగి రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులకు ఇబ్బందిగా మారాయి. మండల పరిధిలోని తోటపల్లి నుంచి వీరాపూర్ గ్రామానికి వెళ్లే రహదారికి ఇరువైపుల ఉన్న ముళ్ల చెట్లు మూలమలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనం కనిపించనంత వేపుగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలను గమనించక ప్రమాదాలు సంభవించే ప్రమాదముందని ప్రయాణీకులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. వడ్లూరు, బేగంపేట, లక్ష్మీపూర్, గూడెం గ్రామస్తులకు కరీంనగర్ ఇతర పట్టణాలకు వెళ్లేముందుకు ఇదే మార్గం అణువుగా ఉండడంతో రాత్రి పగలు తేడా లేకుండా ఎంతో మంది ప్రయాణీకులు ఈ మార్గాన్ని అశ్రయిస్తూ రవాణా సాగిస్తున్నారు. ఇప్పటికైనా ఎద్దైనా ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి ముళ్ల పొదలను తొలగించి ప్రయాణీకుల ప్రాణాలను కాపాడాలని పలువురు ప్రయాణీకులు కోరుతున్నారు.

## నిరుపేదలకు వరం కళ్యాణలక్ష్మి : వైస్ ఎంపిపి



చెక్కును అందిస్తున్న వైస్ ఎంపిపి దేవసాని నిర్మళనరసింహారెడ్డి

**హుస్నాబాద్,జూన్13,ప్రభాతవార్త** నిరుపేద ఆడబిడ్డలకు వరం కళ్యాణ లక్ష్మీ పథకం అని హుస్నాబాద్ వైస్ ఎంపిపి దేవసాని నిర్మళనరసింహారెడ్డి అన్నారు.గురువారం మండలంలోని పొట్లపల్లి గ్రామంలో లబ్దిదారులకు ఆర్ఐ రాజయ్యతో కలసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బంక చందు, నాయకులు శ్రీనివాస్,మార్క అనిల్‌గౌడ్,చంద్రమౌళి, దామోదర్‌రెడ్డి,సంపత్,లక్ష్మీనారాయణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకో .. తాజామాజీ సర్పంచ్

**అక్కన్నపేట,జూన్13,ప్రభాతవార్త** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఒక బ్లాక్ మెయిలర్ అని అక్కన్నపేట తాజామాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కౌశిక్‌రెడ్డి రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌పై ఎలాంటి ఆధారాలు లేకుండా ఇష్ట వచ్చినట్లు ఆరోపనలు చేస్తే సహించేది లేదన్నారు.దమ్ముంటే మంత్రి తప్పు చేసినట్లు ఆధారాలు ఉంటే చూపించాలని లేకుండా ఆరోపనలు చేస్తే ప్రత్యక్షదాడులకు దిగడానికి సైతం వెనకాడబోయేది లేనదాన్నారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కౌశిక్ ఎన్ని అక్రమాలు చేశారు అనేది ప్రజలందరికీ తెలుసన్నారు.ఫ్లైయాష్ రాష్ట్రానికి సంబంధం ఉండదని,అది వేస్ట్ మెటీరియల్ గా దానిని బయటకు అమ్ముతారని,ఈ విషయంలో మంత్రి పొన్నంకు సంబంధం ఏంటని ప్రశ్నించారు.ఈ విషయంపై ఎమ్మెల్యేకు అవగాహన లేకపోవడం సిగ్గుచేటన్నారు.కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో నడుస్తున్న బూడిద తరలింపులో వేబిల్స్ ఉండవని లారీల వోవర్ లోడ్‌ల గురించి కేంద్రాన్ని ఎందుకు నిలదీయడం లేదని ప్రశ్నించారు.కౌశిక్ ఇప్పటికైనా ఒల్లు దగ్గర పెట్టుకోవడంతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు.

## రాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీ ఒంటరిగా పోటీ



సమావేశంలో మాట్లాడుతున్న ఆమ్‌ఆద్మీపార్టీ నాయకులు

**సంగారెడ్డి మున్సిపాలిటి జూన్ 13,ప్రభాతవార్త:** రాబోయో స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలలో ఒంటరిగా పోటిచేస్తామని ఆమ్‌ఆద్మీపార్టీ జహిరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ సల్మాన్‌రాజ్ అన్నారు.గురువారం సంగారెడ్డిలో నిర్వహించిన పార్టీముఖ్య కార్యకర్తల సమావేశంకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని పటిష్ట పరచడానికి జిల్లా, మండల,బూత్‌స్థాయి కమీటిలుఏర్పాటు చేయనున్న ట్లు ఆయన తెలిపారు. ఈనెల 22న హత్నూరలో జిల్లాస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈసమావేశానికి రాష్ట్రస్థాయి నాయకులు హాజరవుతారని తెలిపారు.సమావేశ:లో పార్టీజిల్లా అధ్యక్షులు మిట్టపల్లి రాజేశ్వర్,పార్టీ సంగారెడ్డి నాయకులు సుమన్,నిజామొద్దిన్,జర్రు బాబెల్,పద్మజ, శ్రీనివాస్,వనజదేవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిర్గాపూర్‌లో తైబజార్ వేలం

**సిర్గాపూర్, జూన్ 13, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోపి పంచాయితీ కార్యాలయం ఆవరణలో ఈ నెల 14న తైబజార్‌ను వేలం వేయనున్నట్లు పంచాయితీ కార్యదర్శి నవీన్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10.30 గంటలకు తైబజార్‌కు నిర్వహించే బహిరంగ వేలంలో పాల్గొనే వారు ముందస్తుగా 5వేల రూపాయలను డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు.



బాధితుడికి సెల్‌ఫోన్‌ను అప్పగిస్తున్న ఏసిపి సతీష్

## సీఈఐఆర్ టెక్నాలజీతో బాధితులకు ఫోన్ అప్పగించిన ఏసిపి

**చేర్యాల (మద్దూరు),జూన్13,ప్రభాతవార్త** సీఈఐఆర్ టెక్నాలజీతో బాధితులకు హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్ సెల్‌ఫోన్‌లను అందించారు.మద్దూరు మండల కేంద్రానికి చెందిన వీరేశం,దూల్మిట్ట మండలం కేంద్రానికి చెందిన తుషాలపురం పవన్ అనే వ్యక్తిలు ఇద్దరు ఈ ఏడాది జనవరిలో తమ సెల్‌ఫోన్‌లను ఫోగొట్టుకోగా సీఈఐఆర్ టెక్నాలజీతో దొరికిన వ్యక్తుల నుండి స్వాధీనపర్చుకుని బాధితులకు గురువారం మద్దూరు పోలీస్ స్టేషన్‌లో ఏసిపి చేతుల మీదుగా అందించారు.చేర్యాల సిఐ శ్రీను.మద్దూరు ఎస్సై షెక్ యూనస్ అహ్మద్ అలీ ఉన్నారు.

## దేవాలయాల భూములు కాపాడాలని కొమ్మూరికి వినతి



కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి వినతి పత్రం అందిస్తున్న రెండు గ్రామాల నాయకులు

**చేర్యాల,జూన్13,ప్రభాతవార్త** నాగపురి,శభాష్‌గూడెం గ్రామాల దేవాలయాల భూములను కాపాడాలని రెండు గ్రామాల నాయకులు జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి వినతి పత్రం అందించారు.గురువారం హైదరాబాద్‌లోని కొమ్మూరి నివాసంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి,కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రతాప్‌రెడ్డికి వినతి పత్రం అందించారు.కొంత మంది ప్రజాప్రతినిధులు దేవాలయాల భూములను కబ్జాచేశారని వారి నుండి స్వాధీనం చేసుకుని దేవాలయాలకు చెందేవిధంగా చూడాలని కోరారు.కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజపేట జాను,గూడపు మహేష్,సిద్దులు,దాసరి శ్రీశైలం, శ్రీరాముల కనకయ్య,గంజి కనకయ్య,బాదాసు యాదగిరి,యూరబోయిన శ్రీశైలం,యామి రాజు,ఏదుగుల కనకయ్య,ఉపేందర్ ఉన్నారు.

## మైనార్టీ పాఠశాలలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగ అవకాశాలు

**నర్సాపూర్ జూన్ 13. ప్రభాతవార్త :** నర్సాపూర్ పట్టణంలోని మైనార్టీ బాయ్స్ పాఠశాలలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని నర్సాపూర్ మైనార్టీ బాయ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ సంగమేశ్వర్ ఒక ప్రకటలో తెలిపారు.ఈ మేరకు నర్సాపూర్‌మైనార్టీ బాయ్స్ పాఠశాల యందు పిజీటి ఉర్దు, పిజీటి ఇంగ్లీష్, పిజీటి సోషల్, పిజీటి ఫిజిక్స్, సైన్స్, టిజిటీ ఇంగ్లీష్ లలో ఖళీలున్నట్లు తెలిపారు. ఈ ఖాళీల భర్తీ కై అవుట్ సోర్సింగ్ విదానంలో ఎంపిక చేయబడుతుందని తెలిపారు. ఈమేరకు ఈ ఎంపిక సంగారెడ్డి సమీపంలోని కంది ఆర్ఎల్‌సి కార్యాలయంలో అర్హులైన అభ్యర్తుల నుండి ఈ నెల 15 లోపు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల ఎంపిక డెమో మరియు ఇంటర్వ్యూ రూపంలో కంది ఆర్ఎల్‌సి కార్యాలయంలోజరుగుతుందని తెలిపారు. ఈమేరకు ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చునినర్సాపూర్ మైనార్టీ బాయ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ సంగమేశ్వర్ తెలిపారు.

## విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

**నారాయణఖేడ్ టౌన్, జూన్ 13, ప్రభాతవార్త:** విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేకుండా సరఫరా చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి విద్యుత్ అధికారులను ఆదేశించారు. గురువారం నారాయణఖేడ్‌లో మండల విద్యుత్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం అయి పలు సూచనలు, సలహాలు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు, ప్రజలకు ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని, అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి వచ్చేలా చూస్తానన్నారు. విధి నిర్వాహణలో అలక్ష్యం వహిస్తున్న ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదు తన వద్దకు రాకుండా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు అందుకోవాలని విద్యుత్ అధికారులు, సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు.

## బంకుల్లో యథేచ్ఛగా పెట్రోల్ కల్తి

### -పెట్రోల్‌కు బదులు నీళ్లు-అవాక్కయిన వినియోగదారులు



అల్లాదుర్గంలోని ఇండియన్ పెట్రోల్ బంక్

**అల్లాదుర్గం, జూన్ 13, ప్రభాతవార్త:** పెట్రోల్‌కు బదులు నీళ్లు రావడంతో వినియోగదారులు, నిర్వాహకులు అవాక్కయ్యారు. మెదక్ జిల్లా మండల కేంద్రమైన అల్లాదుర్గం ఐబి చౌరస్తాలో ఇండియన్ పెట్రోల్ బంక్‌ను నిర్వహిస్తున్నారు. మంగళవారం బోడుమట్‌పల్లి నుంచి కొందరు యువకులు పెట్రోల్ కొరకు ఐబి చౌరస్తాలోని ఇండియన్ పెట్రోల్ బంక్‌కు చేరుకుని పెట్రోల్ కొట్టించుకోగా బండిలో పెట్రోల్‌కు బదులుగా నీరు రావడంతో అక్కడి వారు అయోమయానికి గురైనారు. పెట్రోల్‌కు బదులుగా నీరు రావడంతో వాహన చోదకులు బంక్ నిర్వాహకులపై ఆగ్రహం, అసహనం వ్యక్తం చేశారు. పెట్రోల్ కల్తీకి పాల్పడిని బంక్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

## జనసంద్రంగా బోరంచ నల్లపోచమ్మ దేవాలయం అమ్మవారిని దర్శించుకున్న భక్తజనులు

**మనూర్, జూన్ 13, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ గ్రామంలో కొలువుండి భక్తుల కొంగు బంగారంగా నిత్యం భక్తులతో పూజలందుకుంటున్న బోరంచ నల్లపోచమ్మ 7వారాల జాతర ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా 4వ వారమైన గురువారం జాతరకు ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణలోని ఆయా ప్రాంతాల నుంచి భక్తులు తమ కుటుంబ సభ్యులతో చేరుకుని ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ ఈఓ ఆలయ సిబ్బందితో కలిసి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులు అమ్మవారికి బోనాలను పోతురాజుల విన్యాసాల నడుమ సమర్పించి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి, సిద్దు స్వామి, నాగయ్యస్వామి, రమేష్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శేఖర్, భక్తులు పాల్గొన్నారు.





నీటి ఎద్దడితో పంపు సెట్ దగ్గర నీళ్లు పట్టుకుంటున్న దృశ్యం

## సూరంపల్లిలో తీవ్ర మంచి నీటి ఎద్దడి

### అధికారుల నిర్లక్ష్యంతో ప్రజల అవస్థలు

**టేక్మాల్, జూన్ 13 ప్రభాతవార్త:** ప్రత్యేక అధికారుల నిర్లక్ష్యం కారణంగా గ్రామంలో నీటి ఎద్దడి విలయ తాండవం చేస్తున్న వైనం ఇది. టేక్మాల్ మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంలో గత వారం రోజులుగా మిషన్ భగీరథ నీటీ సరాఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. మిషన్ భగీరథ అధికార నిర్లక్ష్యంపై మండల సభలో సభ్యులు ప్రస్తవించిన నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నరని గ్రామస్తులు మండిపడుతున్నారుమిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం ప్రత్యేకాధికారుల అలసత్వంతో నీటి ఎద్దడి విలయతాండవం చేస్తుడంతో ప్రజలు సమీపంలో వ్యవసాయ క్షేత్రాల బొర్లను సైతం ఆశ్రయిస్తు నానా తిప్పలు పడుతున్నారు. గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టక పోవడంతో మురికి కాల్వలు నిండి పోయి రోడ్ల పై నుండి మురికి నీరంత ప్రవహిస్తుందని గ్రామస్తులు చెప్పా రు. గ్రామ ప్రత్యేక అధికారులు మాత్రం గ్రామం వైపు తొంగి చూడడం లేదని, ఈ విషయం సంబంధీత మండల అధికారులకు సమస్యలు వివరిం చిన పట్టించుకోవడం లేదని గ్రామస్తులు అంటున్నారు. ఇప్పటికైనా సంబం ధీత అధికారులు స్పందించి గ్రామంలో నెలకొన్న నీటి, పారిశుద్ధ సమస్యల ను పరిష్కరించాలని కొరుతున్నారు.



నిండి పోయిన మురికి కాల్వ

## విత్తనాలపై రైతులకు సలహాలు సూచనలు: ఏడీఏ



వ్యవసాయ పొలంలో విత్తనాలపై రైతులకు సలహాలు కల్పిస్తున్న ఏడిఏ నూతన్‌కుమార్

**నారాయణఖేడ్, జూన్ 13 ప్రభాతవార్త:** రైతులు తమ పొలంలో వేస్తున్న పత్తి, తదితర పంట విత్తనాలపై నారాయణఖేడ్ ఏడీఏ కె.నూతన్‌కుమార్ రైతులకు సూచనలు సలహాలు అందజేశారు. గురువారం నారాయణఖేడ్ మండల పరిధిలోని చాప్టా(కె) గ్రామంలో రైతులు సాగు చేస్తున్న ఆయా రకాల విత్తనాలపై వారికి సలహాలు సూచనలపై అవగాహన కల్పించారు. రైతులు తమ తమ భూములను వర్షాకాలం వచ్చే సరికి రెండు మూడు సార్లు దుక్కిచేసి సిద్ధం చేసుకోవాలని అన్నారు. రైతులు తమ పంట పొలాల్లో రసాయన ఎరువుల కంటే పశువుల (ఎరువు) వాడటం పంటల దిగుబడి అధికంగా వస్తుందన్నారు. ముఖ్యంగా పత్తి విత్తనాలు అన్ని రకాల కంపెనీలు బిటీ టూ విత్తనాలు మన భూములకు అనుకూలమా లేదా అనే వాటిపై రైతులు గమనించాలని అన్నారు. విత్తనాలు వేసే ముందు రైతులు భూమికి సరిపడా వర్షం కురిసిందా లేదా చూసుకుని విత్తనాలు విత్తుకోవాలని అన్నారు. విత్తిన 48గంటల్లో కలుపు నివారణ మందు అనగా పెండిమితలిన్ మందును ఒక ఎకరానికి 750 మి.లి. మందును పిచికారి చేయాలి. ఇలా చేయడం వల్ల ఒక నెల రోజుల పాటు కలుపు రాకుండా నివారణ చేసుకోవచ్చున్నారు. అన్ని రకాల కంపెనీలు డీఏపీలో నత్రజని 18 శాతం భాస్వరం 46శాతం మాత్రమే ఉంటుంది. అన్ని రకాల కంపెనీలు డీఏపీ మన భూములకు పని చేస్తుందని రైతులు గమనించాలని వారన్నారు. ఏమైన సందేహాలు సూచనలు అవసరమైతే అందుబాటులో గల వ్యవసాయ శాఖ అధికారులకు సంప్రదించి తెలుసుకోవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శంకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తొలకరిలో మెరిసే....ఆరుద్ర పురుగులు

**రామాయంపేట మున్సిపాలిటీ, జూన్ 13, ప్రభాతవార్త ః**

ఆరుద్ర పురుగులు....వానకాలంలో తొలకరిజల్లు కురియగానే నేలపై కనులవిందు చేస్తాయి. ఎరుపు రంగులో చిన్నవిగా కనిపించే ఈ పురగులు బీడువారిన నేలల్లో వర్షం కురవగానే మట్టిలో నుంచి వస్తాయి. ఆరుద్ర కార్తెలో తొలకరి చినుకులు కురవగానే నేలపై ఎర్రగా కనిపిస్తాయి. వర్షాకా లంలో ప్రత్యేకంగా కనిపించే ఈ ఆరుద్ర పురు గుల గురించి తెలుసు కుందాం......వానలు కురియగానే కనిపించే ఈ పురుగును చూడగానే రైతన్న ఎంతగానో పులకరిస్తాడు. తొలకరి చిరుజల్లుతో ఎన్నో అందాలను పరిచయం చేసి ప్రకృతిలో భాగమైనవి ఈ ఆరుద్ర పురుగులు. ప్రకృతిలో ఎన్నో రకాల పురుగులు కనిపించినప్పటికీ... ఇవి ఎంతో ప్రత్యేకం. ఎరుపు రంగులో కనిపించే ఈ పురుగులు వేలి గోరంత పరిమాణంలో ఉంటాయి. కొన్ని ప్రాంతాల్లో వీటిని కుంకుమ పురుగులు అని కూడా అంటారు.



### ఆరుద్ర పురుగు వచ్చిందంటే...ఏడాదంతా వర్షాలే....!!

వర్షాకాలం ఆరంభంలో, ఆరుద్ర కార్తె ప్రారంభంలో కనిపించే ఈ ఎర్రని పురుగు ఎంతో ప్రత్యేకమైనది. ఈ పురుగు కనిపించిందంటే చాలు ఏడాదంతా భారీ వర్షాలు కురుస్తాయని నమ్ముతారు రైతులు. కాలువలు, కుంటలు నీటితో నిండి, పంటలు సమృద్ధిగా పండుతాయని విశ్వసిస్తారు. అందుకే ఈ వర్షం తొలకరిలో ఆరుద్ర పురుగులు కనిపించగానే రైతులు ఎంతో సంతోషంగా ఉంటారు.

## ఎంపిని సన్మానించిన అఖిల భారత మహిళా మండలి

**నారాయణఖేడ్ టౌన్, జూన్ 13, ప్రభాతవార్త:** జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేశ్ కుమార్ శెట్కార్‌ను గురువారం అఖిల భారత మహిళా మండలి బాధ్యులు ఘనంగా సన్మానించారు. హైద్రాబాద్‌లోని శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున ఫంక్షన్ హాల్‌లో అఖిల భారత మహిళా మండలి ఆధ్వర్యంలో ఎంపిగా ఎన్నికైన సురేశ్ కుమార్‌శెట్కార్‌ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆది జగద్గురువు పంచాచార్య యాగ మహోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కాశీ జగద్గురువు, ఉజ్జయిని జగద్గురువు, శ్రీశైలం జగద్గురువు, బీచ్కుద పీఠాధిపతి సోమాయప్ప తదితరులు పాల్గొని సురేశ్‌కుమార్ శెట్కార్‌ను అభినందించి ఆశీర్వచాలను చేశారు.



# జిహెచ్ఎంసి ఉద్యోగుల్లో బదిలీల టెన్షన్ ..!

- పలు విభాగాల్లో ఏళ్ల తరబడి తిష్ట
- పెరిగిపోతున్న అవినీతి..కదిలించలేని పరిస్థితి
- బదిలీ చేసినా మళ్లీ ఆ స్థానాలకే వచ్చి విధులు
- మూడేళ్లు దాటినవారిపై ఉన్నతాధికారుల ఫోకస్
- మరికొద్ది రోజుల్లోనే మార్పులు జరిగే అవకాశం




**హైదరాబాద్, జూన్ 13 ప్రభాతవార్త :** జిహెచ్ఎంసిలో బదిలీల టెన్షన్ ఉద్యోగులకు పట్టుకుంది. ఏళ్లతరబడి తాము అనుకున్న స్థానాల్లోనే ఉంటూ ఆడిందే ఆట..పాడిందే పాటగా సాగించిన పలువురు ఉద్యోగులు తమ స్థానచలనం తప్పదని టెన్షన్ పడుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారం లోకి వచ్చి తర్వాత ఆపార్టీ నేతల అండదండలతో వివిధ ప్రాధాన్యత శాఖల్లోకి వచ్చి ఉద్యోగం చేస్తున్న వారు తమ పరిస్థితి ఏంటోనని చర్చించుకుంటున్నారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మున్సిపల్ ఈశాఖలో మార్పులుతేవాలని నిర్ణయించారు. ఈనేపథ్యంలో మూడేళ్లకుపైగా ఒకేచోట పనిచేసే ఉద్యోగులపై ఫోకస్ పెట్టారు. జోనల్ స్థాయినుంచి కిందిస్థాయి వరకు ఉద్యోగుల దాకా వివరాలు సిద్ధంగా ఉంచారు. అయితే కమిషనర్ రోనాల్డ్‌రోస్ రెండు వారాల పాటు సెలవులపై వెల్లడంతో అది పెండింగ్‌లో పెట్టినట్లు తెలుస్తుంది. ప్రధానంగా అవినీతి ఆరోపణలు, డ్యూటీలు సరిగా చేయనివారు, ప్రజలు అందుబాటులో లేకుండా ప్రజల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించే ఉద్యోగులపై వేటు పడనున్నట్లు తెలుస్తుంది. ఇటీవల కొన్ని శాఖల్లో జరుగున్న అవినీతిపై విజిలెన్స్ విచారణ సైతం చేయించారు. ఆరోపణలు వస్తున్న మరి కొన్ని డిపార్ట్‌మెంట్‌లపై విజిలెన్స్ విచారణ చేయడానికి సిద్దమవుతున్నట్లు తెలుస్తుంది.

**కమిషనర్లు వస్తుంటారు పోతుంటారు..మేము లోకల్**

హైదరాబాద్ మహానగర పాలక సంస్థలో విధులు నిర్వహించే ఉద్యోగులు సంవత్సరాల తరబడి పాతుకుపోతున్నారు. వారిని ఆ స్థానాల నుంచి కదిలించడం కష్టతరంగా మారింది. కమిషనర్లు వస్తుంటారు...పోతుంటారు కానీ మమ్మల్ని ఇక్కడ నుంచి కదిలించే వారు లేరు అన్న ధీమా ఆయా అధికారుల్లో కనిపిస్తుంది. కొందరు అధికారులు అపాయింట్‌మెంట్ ఆర్డర్ తీసుకుని వచ్చి విధుల్లో చేరి ఆతర్వాత రిటైర్‌మెంట్ వరకు ఇక్కడే ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్నారంటే పరిస్థితి ఏవిధంగాఉందో అర్థమవుతుంది. దీంతో అలాంటి శాఖల్లో అవినీతి విచ ్చల విడిగా పెరిగిపోయిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**బదిలీ అయినా .. పలుకుబడితో మళ్లీ అక్కడికే...**

ముఖ్యంగా సంస్థలో సర్కిల్ కార్యాలయం మొదలు ప్రధాన కార్యాలయం వరకు చాలా మంది ఉద్యోగులు సంవత్సరాల తరబడి పాతుకుపోయి విధులు నిర్వహిస్తున్నారు. సాధారణ బదిలీలు మొదలుకుని పదోన్నతులు వచ్చినప్పటికి బదిలీ అవ్వడం, తమ పలుకుబడి ఉపయోగించి రెండు మూడు నెలల్లో తిరిగి రావడం సాధాణం అయింది.

ఒకవేళ బదిలీ అనివార్యమైతే పక్కనే ఉన్న సర్కిల్‌కు వెళ్తున్నారు. ఉదాహరణకు ఉప్పల్ సర్కిల్ నుంచి ఎల్‌బినగర్‌గానీ, సికింద్రాబాద్‌కు వెళ్తున్నారు. కాప్రా సర్కిల్ నుంచి బదిలీ చేస్తే మల్కాజిగిరి సర్కిల్, అల్వాల్ నుంచి బదిలీ చేస్తే సికింద్రాబాద్ సర్కిల్‌కు వెళ్తూ, తిరిగి రెండు మూడు నెలలోపే పైరవీలు చేసుకుని అదే స్థానాలకు చేరుతున్నారు. అలాగే పాతబస్తీలో విధులు నిర్వహించే అధికారులల్లో చాలా మందికి బదిలీ ప్రక్రియ అంటే ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారుతుందన్న వాదన వినిపిస్తుంది. ముఖ్యంగా టౌన్‌ప్లానింగ్, పారిశుద్ధ్యంతో పాటు పలు శాఖల్లో

## ప్రజా సమస్యల పరిష్కారంలో బాధ్యతగా వ్యవహరిస్తాం

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 13, ప్రభాతవార్త**

ప్రజాసమస్యల పరిష్కారంలో అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ నాయకులు, అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాషఅభినవ్‌ని గురువారం కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో నాలాలు డ్రైన్లు పొంగి పొర్లుతున్నాయని వాటికి సైడ్ వాల్స్ దానిపైన స్లాబ్ వేయడం నాలాల్లో పూడిక తీయడం వంటి పనులపై బండి రమేష్ కమీషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందించినట్లు రమేష్ తెలిపారు. సమస్యల పరిష్కారంలో స్థానిక సంక్షేమ సంఘాలు ప్రభుత్వ అధికారులకు సహకరించాలని జోనల్ కమిషనర్ నాయకులకు సూచించారు. వీటితోపాటు నియోజక వర్గంలో కూరగాయల మార్కెట్లు ఏర్పాటు, చెత్త తరలింపు, పారిశుధ్య నిర్వహణ వంటి సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అధిక నిధులు అవసరమైనపక్షంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి తాము సమకూర్చగలమని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ, బి బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండండి

**అల్వాల్, జూన్ 13 ప్రభాతవార్త:** వర్షాకాలంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కోరారు. గురువారం మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని కొత్తబస్తీ, జనప్రియ తదితర లోతట్టు ప్రాంతాలలోని నాలాలను కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి వివిధ శాఖల అధికారులుతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. నాలాలు పూడికతీత పనులను సత్వరం చేపట్టాలని ఆదేశించారు. వేసవి కాలం లోనే పూర్తి స్థాయిలో నాలాలు పనులు చేపట్టి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. అసంపూర్తిగా పనులు జరిగిన నేపథ్యంలో చిన్నపాటి వర్షానికే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వేశాఖ ఎడిఇ రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# స్టేషనరీ కొనుగోళ్లలో జాగ్రత్తలు తప్పనిసరి..!

- పరిశీలించి కొంటేనే మన్నికైన వస్తువులు లభ్యం
- తల్లిదండ్రులు, విద్యార్థులతో కిక్కిరిసిపోతున్న దుకాణాలు
- అధిక ధరలతో దోపిడీచేస్తున్న స్టేషనరీ వ్యాపారులు



**హైదరాబాద్, జూన్ 13,ప్రభాతవార్త:** వేసవి సెలవులను ముగించుకుని విద్యార్థులు తిరిగి పాఠశాలలకు వెళ్తున్నారు. వారికి పుస్తకాలు నోట్ బుక్‌లు, బ్యాగ్‌లు, పెన్నులు, పెన్సిళ్లు కొనడంలో తల్లిదండ్రులు నిమగ్నమైపోయారు. దీంతో నగరంలోని వివిధ స్టేషనరీ షాపులు విద్యార్థులు, తల్లిదండ్రులతో కిక్కిరిసిపోతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉచితంగానే ఇస్తున్నా..ప్రైవేట్ పాఠశాలల్లో కొనుక్కోవాల్సి ఉంటుంది. ఇప్పటికే అధిక ఫీజులతో బేజారవుతున్న తల్లిదండ్రులకు పుస్తకాల కొనుగోలు అదనపు భారం అవుతోంది. చాలా ప్రైవేట్ పాఠశాలలు ముందే ఆయా కంపెనీల వారితో మాట్లాడుకుని భారీ మొత్తంలో స్కూళ్లకే నోట్ బుక్స్ తెప్పించుకొని విద్యార్థులకు అధిక ధరలకు అమ్ముతున్నారు. కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలైతే సొంతంగా పుస్తకాలను ముద్రించి ధరను కూడా వారే నిర్ణయించి విద్యార్థుల నుండి అందినకాడికి దోచుకుంటున్నారు. ఈ దోపిడీ ఇలాఉంటే స్టేషనరీ నిర్వాహకులు విద్యార్థులను, తల్లిదండ్రులను నిలువునా దోచేస్తున్నారు. ఈమేరకు తూనికలు కొలతల అధికారులు నగరంలోని పలు ప్రాంతాల్లో స్టేషనరీ, గిఫ్ట్ షాపుల్లో విస్తృతదాడులు నిర్వహించారు. పుస్తకాల అమ్మకాల్లో కొందరు వ్యాపారులు భారీగా మోసం చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ప్రత్యేకించి పుస్తకాలపై ఎమ్మార్పీ ధరలు ముద్రించకపోవడం, తయారీ దారుడి చిరునామా లేకపోవడం వంటివి అధికారులు తనిఖీల్లో బయటపడ్డాయి. వ్యాపారులు చెప్పినట్టుగా నిర్ణీత పేజీలు లేకపోవడం, పుస్తకం మందం తక్కువగా ఉండటం వంటివే కాకుండా ఎంఆర్‌పీ ముద్రించకుండా ధరలు వారే నిర్ణయించి అమ్ముతున్నారు. ఇక గిఫ్ట్ ఆర్టికల్స్, పెన్నులు, పిల్లలకు అవసరమై వస్తువులు, నోట్‌పుస్తకాలు ఇతర వస్తువులపై ఎమ్మార్పీ ధరలు లేకుండా అమ్ముతున్న విషయం బయటపడటంతో ఆయా స్టేషనరీలను హెచ్చరించి నోటీసులు ఇచ్చారు

**తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలి...**

వినియోగదారుల హక్కుల చట్టం–1986 ప్రకారం ప్రతి అమ్మకందారుడు అమ్మే వస్తువులకు సంబంధిచి ఎమ్మార్పీ, ఉత్పత్తిదారుడి చిరునామా ముద్రించాలి. అయితే స్టేషనరీ షాపుల్లో మాత్రం ఎలాంటి ఎమ్మార్పీ, చిరునామాలు లేకుండా వినియోగదారుల కళ్లుగప్పి అందినకాడికి దోచుకుంటున్నారు. ఇప్పటికే అధిక ఫీజులతో బేజారవుతున్న తల్లిదండ్రులకు పుస్తకాల కొనుగోలు అదనపు భారంగా మారింది. షాపుల్లోనూ ప్రైవేట్ పబ్లిషర్ల పుస్తకాలు ఎక్కువ ధరకే అమ్ముతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు కొన్ని జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎక్కడ తక్కువ ధరకు దొరుకుతాయో ముందుగానే కనుక్కోవాలి. హోల్‌సేల్ వ్యాపారుల వద్ద పుస్తకాలు కొనుగోలు చేస్తే తక్కువ ధరకు దొరకడంతో పాటు నాణ్యమైన పుస్తకాలు, నోట్‌బుక్‌లు దొరికే అవకాశం ఉంది. నోట్స్ కొనేటప్పుడు పేపర్ క్వాలిటీ, అట్టలు గట్టిగ ఉన్నాయా లేదా చూసుకోవాలి. అలాగే పెన్నులు,పెన్సిళ్లు సైతం తక్కువ ధరకే లభిస్తాయి. ఆమేరకు కొనుగోలు దారుడికి లాభం కలిగినట్టే.. నోట్ పుస్తకాలన్నీ ఒకేసారి కాకుండా అర్ధ సవత్సరానికి సరిపడకొని మిగతావి కొన్ని నోట్స్ రాయడం పూర్తయిన తర్వాత కొనాలి. ఒకేసారి నోట్స్ బుక్ కొటే విద్యార్థి వాటిని వృథా చేసే ఆస్కారం ఉంటుంది.

అంతేకాకుండా వాటిని స్కూళ్లనో.. లేక ఇంట్లోనో పోగొట్టే అవకాశం ఉంటుంది. అలాగే బ్యాగుల కొనుగోలు విషయంలోనూ తల్లిదండ్రులు వాటి నాణ్యతను, మన్నికను తప్పక దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు సౌకర్యంగా ఉన్న బ్యాగులనే కొనాలి. వాటిలో కంపాక్స్ బాక్స్, టిఫిన్ బాక్స్ వంటివి పెట్టుకోవడానికి అనువుగా ఉన్నవాటిని ఎంపిక చేసుకోవాలి. ఇక పెన్నుల పెన్సిళ్లు కొనడంలో జాగ్రత పాటించాలి. ఒకేసారి ప్యాకెట్‌కంటే ఎక్కువ కొనొద్దు అలాకొంటే విద్యార్థులు వాటిని పోగొట్టే అవకాశం ఉంటుంది. ఇక స్కూల్‌డ్రెస్‌లు,షూస్ వంటి వాటి కొనుళ్లపైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఒకసారి కొంటే సవంత్సరం అంతా వినియోగిస్తారు కాబట్టిమన్నికైన, చూసేందుకు బాగా ఉన్నవాటినే కొనాలి. రేటు విషయంలో మనంకొనుగోలు చేసే వస్తువుల ధరలు పలు దుకాణాల్లో వాకబు చేయడంద్వారా తక్కువ దొరకడంతో పాటు నాణ్యమైన వస్తువులు దొరికే అవకాశం ఉంది. ఇలా ప్రతి తల్లిదండ్రులు తగిన జాగ్రత్తతో వస్తువులను ఎంపిక చేసుకుంటే ప్రతి పైసా వృథా కాకుండా ఉంటుంది.




# నగరంలో దంచి కొట్టిన వర్షం

**పలుచోట్ల ట్రాఫిక్ జామ్**

**హైదరాబాద్, జూన్ 13 ప్రభాతవార్త :** నగరంలో వర్షం దంచి కొట్టింది. గురువారం మధ్యాహ్నం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎండతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఆపై వర్షం పడటంతో ప్రజలు ఉపశమనం పొందారు. ఏకదాటిగా కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాలు నీటమునగగా, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. డ్రైనేజీలు పొంగి ప్రవహించాయి. హయత్‌నగర్, వనస్థలిపురం, ఎల్బీనగర్, నాగోల్, చైతన్యపురి, గడ్డిఅన్నారం, దిల్‌సుఖ్ నగర్, మలక్‌పేట్,సైదాబాద్, సంతోష్‌నగర్, బిఎన్‌రెడ్డినగర్, మీర్‌పేట్, హైకోర్టు, పాతబస్తీ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురవడంతో రహదారులపైకి వరదనీరు చేరింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వనస్థలిపురంలో జాతీయ రహదారిపై భారీగా వరద నీరు చేరింది. చింతల్‌కుంట వద్ద వర్షపు నీరు చేరి చెరువును తలపించింది. పనామా–ఎల్బీనగర్ మధ్య వాహనాలు స్తంభించిపోయి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వర్షంతో రోడ్లపై వాహనదారులు అవస్థలు పడ్డారు. రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జిహెచ్ఎంసి విపత్తు నిర్వహణ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి.

## తెలుగుభాషలో అత్యుత్తమ ప్రతిభకు

# అమృతవల్లికి అంతర్జాతీయ అవార్డు

**నాంపల్లి, జూన్ 13 ప్రభాతవార్త :** ప్రతీయేట వివిధ దేశాలకు చెందిన ప్రతిభావంతులను గుర్తించి అంతర్జాతీయ పురస్కారంతో సత్కరిస్తున్న మలేషియాకు చెందిన యునైటెడ్ హెరిటేజ్ ఆర్ట్ అండ్ కల్చరల్ సంస్థ ఆ పురస్కారానికి ఈ సంవత్సరానికిగానూ ఎ.వి.ఎస్.డి.అమృతవల్లిని ఎంపిక చేసినట్లు తెలంగాణ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన మన సంస్కృతి పరీక్షా సంచాలకుడు డా. అనిల్‌కుమార్ దివేది గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ సంస్థ రాష్ట్రస్థాయిలో తెలుగు ప్రతిభా పరీక్షలో నిర్వహించిన పరీక్షల్లో వరుసగా 6సార్లు విజేతగా నిలవడంతోపాటు సీబీఎస్ఈ పదో తరగతిలో 99శాతం మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. జూన్ 17న మలేషియాలోని కౌలాలమ్‌పూర్‌లో జరుగనున్న అంతర్జాతీయ పురస్కారాల ప్రదానోత్సవంలో అక్కడి ప్రముఖ అతిథుల చేతులమీదుగా అమృతవల్లికి అంతర్జాతీయ పురస్కారం అందజేస్తారని తెలిపారు. భారతదేశం నుండి ఈమె ఎంపికపట్ల చిన్నారి తల్లిదండ్రులతోపాటు పాఠశాల డైరెక్టర్ విజయ్‌ప్రకాష్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తపరిచారు.

# యుపిఎస్‌సి పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**


మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**హైదరాబాద్, జూన్ 13,ప్రభాతవార్త:** ఈ నెల 16 ఆదివారం నిర్వహించే యూనియన్ పబ్లిక్ సర్వీసెస్ ప్రిమిలినరీ పరీక్షను సాఫీగా, ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ మేరకు గురువారం నాంపల్లి ఎగ్జిబిషన్‌గ్రౌండ్స్ లోగల సరోజిని నాయుడు వనితా మహావిద్యాలయంలోని సమావేశమందిరంలో యుపిఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షణ నిర్వహణపై సూపర్‌వైజర్లు, రూట్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యుపిఎస్సీ ప్రిలిమినరీ పరీక్షను ప్రశాంతంగా, జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. జిల్లాలో 99 పరీక్షా కేంద్రాల్లో 45,153 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. జూన్ 16న ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు పేపర్ 1, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 4.30 వరకు పేపర్ 2 పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో రెండు పేపర్లకు పరీక్షా సమయం కంటే 30 నిమిషాల ముందే సెంటర్లలోకి చేరుకోవాలన్నారు. అలాగే అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తేవడానికి వీల్లేదని, అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించి సెంటర్లకు పంపడం జరుగుతుందన్నారు. అలాగే పరిశుభ్రమైన టాయిలెట్స్, తాగునీరు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి యూపిఎస్సీ పరీక్ష నిర్వాహణపై పవరపాయింట్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, యుపిఎస్సీ డిప్యూటీ సెక్రటరీ శైలేష్ గౌతమ్, అశోక్‌జోషి, ఆర్డీవోలు మహిపాల్, దశరథ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు మర్రి అభినందనలు..

**బేగంపేట జూన్ 13,ప్రభాతవార్త :** కేంద్ర మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన జి.కిషన్‌రెడ్డి బండి సంజయ్‌కుమార్‌లు గురువారం ఢిల్లీలోని తమ తమ కార్యాలయాల్లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో బీజేపీ శ్రేణులు తరలివెళ్లి వారిరువురికి అభినందనలు తెలియజేసారు. మాజీ ఎన్‌డీఎమ్‌ఏ ఉపాధ్యక్షులు మర్రి శశిధరరెడ్డి కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లనుకల్సి శుభాకాంక్షలు తెలియజేసారు.

## వర్షం నీరు నిలవకుండా ముందస్తు జాగ్రత్తలు

**సికింద్రాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ రవికిరణ్**

**బేగంపేట జూన్ 13, ప్రభాతవార్త :** సికింద్రాబాద్ పరిధిలో వర్షపు నీరు నిల్చి ఉండే 17 పాయింట్లను గుర్తించి ఆయా ప్రాంతాలను గురువారం సందర్శించి ఆయా ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వకుండా ఉండేలా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టి నట్లు సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ రవి కిరణ్ తెలియజేసారు.సికింద్రాబాద్ జోన్‌పరిధిలో వర్షపునీరు నిల్చి ఉండే ప్రాంతాల్లో వర్షం రాకముందే తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టామన్నారు. ట్రాఫిక్ పోలీసులతో కల్సి 17 ప్రాంతాలను పరిశీలించామన్నారు. వారి సిబ్బందికి అవగాహన కల్పించామన్నారు. ఎక్కడ నీరు నిలిచినా, చెట్ల కొమ్మలు రోడ్లపై ఉన్నా వాటిని వెంటనే తొలగించడం జరుగుతుందని, ఒక వేళ తమ దృష్టికి రాని సమస్యలు ఏమైనా ఉంటే ప్రజలు స్వచ్ఛందంగా అధికారుల దృష్టికి తీసుకు వస్తే వెంటనే వాటిని తొలగించి సమస్యను పరిష్కరిస్తామని ప్రజలు వర్షం కురుస్తున్న సమయంలో అప్రమత్తంగా ఉంటూ తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు ,జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో కంట్రోలు రూం 040 2111111 నెంబరుకు సమాచారం ఇవ్వాలని జోనల్ కమీషనర్ రవి కిరణ్ తెలియజేసారు.

## ప్రభుత్వ ఉద్యోగికి రూ.1లక్ష టోకరా

**అశ్లీల వీడియోలు, వేధింపు సందేశాల పేరుతో మోసం**

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** అశ్లీల వీడియోలు, వేధింపు సందేశాలు పంపినందుకుగానూ కేసు నమోదు చేశామంటూ ప్రభుత్వ ఉద్యోగి నుంచి సైబర్ నేరస్థులు రూ.1లక్ష కాజేసిన ఘటన గురువారం చోటు చేసుకుంది. నగర సైబర్ సెక్యూరిటీ పోలీసుల వివరాల ప్రకారం, హైదరాబాద్‌కు చెందిన ప్రభుత్వ ఉద్యోగి(38)కి తొలుత టెలికామ్ డిపార్ట్‌మెంట్ పేరుతో ఫోన్ చేసిన సైబర్ నేరగాళ్ళు, అతడి ఫోన్ నెంబరుని బ్లాక్ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం అతడి పేరు మీద ముంబైకు చెందిన 17 మంది నుంచి అశ్లీలమైన పోర్న్ వీడియోలు, వేదింపు సందేశాలు పంపుతున్నట్లు ఫిర్యాదులందాయనీ తెలిపారు. కాగా, తాను అటువంటివేవీ పంపలేదని బాధితుడు చెప్పగా, నేరానికి ఉపయోగించిన ఫోన్ నెంబర్ బాధితుడి పేరుమీదే ఉందని, తాము చర్యలు తీసుకున్నట్లు అపరిచిన వ్యక్తులు ఫోన్లో తెలిపారు. అనంతరం బాధితుడికి ముంబై సైబర్ క్రైమ్ పేరుతో నకిలీ వాట్‌సాప్ వీడియో కాల్ వచ్చింది. అతడి పేరు మీద నమోదైన ఫిర్యాదునీ, ఎఫ్ఐఆర్ కాపీనీ వాట్‌సాప్ ద్వారా పంపించారు సైబర్ నేరగాళ్ళు. పోలీసుల హిట్‌లిస్టులో ఉన్న నేరస్థుడు నరేష్‌గోయల్ మనీ లాండరింగ్ కేసులో బాధితుడి పేరు ఉన్నట్లు గుర్తించాడు. నేరస్థుడు నరేష్‌గోయల్, బాదితుడికి కమీషన్ డబ్బు పంపినట్లుగా వాంగ్మూలం ఇచ్చాడని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఆర్‌బీఐ ఉత్తరువుల ప్రకారం అతడి బ్యాంకు ఖాతాలు నరేశ్ గోయల్ బ్యాంకు ఖాతాలతో మ్యాచ్ అయ్యాయా లేదా అనే నిర్ధారణ చేయాలని నమ్మబలికారు. అనంతరం బాధితుడి బ్యాంకు ఖాతా నుంచి డబ్బుతో పాటు, స్క్రీన్ షాట్ పంపమని ఒత్తిడి చేశారు. వారికి రూ.1లక్ష పంపిన అనంతరం జరిగినది మోసమని బాధితుడు ఆలస్యంగా గ్రహించాడు. దాంతో అతడు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించగా, ఈమేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాధితుడి డబ్బు రికవరీ చేసే కోణంలో చర్యలు తీసుకుంటున్నారు.

# బాలిక ఆత్మహత్య..

**పేట్ బషీరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త :** ఒక మైనర్ బాలిక ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం కందులూరు గ్రామానికి చెందిన కంభం శివ నాగరాజు దూలపల్లిలోని రామచంద్ర నిలయంలో నివాసం ఉంటూ మేస్త్రీగా పని చేస్తున్నాడు. ఇతనికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుమార్తె భవ్యశ్రీ మైనర్ ఇటీవల పదవ తరగతి సొంత ఊళ్లో పూర్తి చేసి తల్లిదండ్రుల వద్దకు పది రోజుల క్రితమే వచ్చింది. గురువారం మధ్యాహ్నం సుమారు 2గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు శ్రీభవ్య మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

## కిషన్‌రెడ్డిని అభినందించిన బిజెపి నేతలు

**యూసుఫ్‌గూడ, జూన్ 13, ప్రభాతవార్త :** బొగ్గుగనుల శాఖమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కిషన్‌రెడ్డిని డిల్లీలోని వారి కార్యాలయంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపి అధికార ప్రతినిధి కొలన్ సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. జుబ్లిహిల్స్ నియోజవర్గంలోని బీజేపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే లంకల దీపక్‌రెడ్డి మాజీ కార్పోరేటర్ కిలారి మనోహర్ తదితరులు కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు.


కిషన్‌రెడ్డికి అభినందనలు తెలుపుతున్న హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపి అధికార ప్రతినిధి కొలన్ సత్యనారాయణ

# విద్యారంగంపై సిఎం ప్రత్యేక శ్రద్ధ : ప్రొ. కోదండరామ్

**పంజాగుట్ట జూన్ 13 ( ప్రభాతవార్త) :** విద్య పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని టీజెఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. పంజాగుట్ట ఎర్రమంజిల్ కాలనీలో ప్రభుత్వ పాఠశాల భవనం తరలింపు విషయమై పూర్వ విద్యార్థులు, స్థానికులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో పాఠశాల భవన సముదాయానకి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలసి స్థానికులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఎర్రమంజిల్‌లోని ప్రభుత్వ పాఠశాల భవనాన్ని ప్రభుత్వం నిమ్స్ ఆసుపత్రి, నూతన భవనాలు నిర్మించడానికి కేటాయించిన నేపథ్యంలో పాఠశాలకు అక్కడే మరోస్థలాన్ని కేటాయియించడం జరిగింది. అయితే కేటాయించినస్థలంలో నిర్మాణం మొదలు పెట్టకపోవడంతోపాటు ప్రస్తుతం ఉన్న పాఠశాలకు రావడానికి విద్యార్థులకు దారిలేకపోవడంతో నిమ్స్ ఆసుపత్రి నుండి విద్యార్థులు రాకపోకలు సాగించాల్సి రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై స్థానిక అసోసియేషన్ నాయకులు ప్రొ కోదండరామ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ దృష్టికి తీసుకెళ్లడంతో వారు వెంటనే స్పందించి గురువారం స్కూల్ ప్రాంతాన్ని సందర్శించి సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేందర్ మాట్లాడుతూ నిమ్స్ అవసరాల దృష్ట్యా ప్రభుత్వం ఈ స్థలాన్ని ఆసుపత్రికి కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రత్యామ్నాయ స్థలం ఇవ్వడంజరిగిందని అక్కడ వెంటనే పనులు ప్రారంభమయ్యే విధంగా చూస్తామన్నారు. అక్కడ నుండే ఆర్ అండ్ బి ఈఎన్‌సీ గనతిరెడ్డి, నిమ్స్ డైరక్టర్ బీరప్పలను పిలిపించుకుని సమస్య వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. నూతన పాఠశాల భవన శంఖుస్థాపన వారం రోజుల్లో మొదలు పెట్టాలని, శంఖుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆహ్వానిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. దసరా నాటికి భవన నిర్మాణ పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అప్పటి వరకు విద్యార్థుల రాకపోకలకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు అరుణ్ కుమార్, కళ్యాణ్, సుధాకర్, అంజాద్, జగన్ తదితరులు పాల్గొన్నారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపిన ప్రొ కోదండరామ్, ఎమ్మెల్యే నాగేందర్‌లకు స్థానికులు, పూర్వ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# అటవీ సెక్షన్ అధికారుల ప్రవేశ శిక్షణా స్నాతకోత్సవం


ప్రతిభను కనబరిచిన అధికారులకు బంగారు పతకాలను అందజేస్తున్న ఎస్.జె.ఆషా

**జీడిమెట్ల, జూన్ 13, ప్రభాతవార్త** తెలంగాణ అటవీ అకాడమీ, దూలపల్లిలో గురువారం 22వబ్యాచ్ శిక్షణ అటవీ సెక్షన్ అధికారుల ప్రవేశ శిక్షణా కార్యక్రమ స్నాతకోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ అటవీ అకాడమీ సంచాలకులు ఎస్.జె.ఆషా పాల్గొన్నారు. సెక్షన్ అధికారుల కోర్స్ డైరెక్టర్ ఎస్.ఎ నాగినీ భాను శిక్షణా కార్యక్రమం రిపోర్టును సమర్పించారు. సమావేశంలో శిక్షణార్థులకు ఎస్.జె.ఆషా దృవపత్రాలను, ప్రతిభనుకనబరిచిన అధికారులకు బంగారు పతకాలను, పత్రిభా పత్రాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ అటవీ డివిజన్‌కు చెందిన టి. వినోద్‌కుమార్ అత్యధికంగా 5 బంగారు పతకాలను సాధించారు. అదిలాబాద్ అటవీ డివిజన్‌కు చెందిన వి.సరిత 3 పతకాలను, జి.శ్రీనివాస్ 2 పతకాలను, ఎస్.కె.నహీదా పర్వీన్, కె.ఆరిస్టాటిల్, ఎస్.శ్రీకాంత్, పి.మమత ఒక్కొక్క బంగారు పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా శిక్షణ ముగించుకున్న అధికారులు మాట్లాడుతూ తాము తెలంగాణ అటవీ అకాడమీలో శిక్షణా కాలంలో వృత్తి సంబంధమైన జ్ఞానాన్ని, మెళకువలను నేర్చుకున్నామన్నారు. వాటిని క్షేత్రస్థాయిలో వినియోగించి వృత్తిని సమర్థవంతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం ఎస్.జె.ఆషా మాట్లాడుతూ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అధికారులకు అభినందనలు తెలిపారు. అటవీశాఖ ఉద్యోగాలు ప్రత్యేకమైనవని, అటవీ భూములను కాపాడాలని, అటవీ రక్షణతో పాటు ప్రజలలో పర్యావరణం పట్ల అవగాహనను పెంపొందించడానికి కృషిచేయాలని కోరారు. అనంతరం విశ్రాంత అటవీ అధికారులు ఎ.కిషన్, జి.రవీందర్‌లు ప్రసంగించారు. కార్యక్రమంలో అటవీ అకాడమీ అదనపు సంచాలకులు ఎస్.రమేష్, సంయుక్త డైరెక్టర్ బి.ప్రవీణ్, డిప్యూటీ డైరెక్టర్లు సి.హెచ్. గంగారెడ్డి, వి.ఆంజనేయులు, వి.రామమోహన్, ఎన్.ఆర్.సంగీత, రేంజ్ అధికారులు ఎం.వంశీకృష్ణ, సుభాష్‌చంద్రయాదవ్, స్వరూపరాణి, రామ్ మోహన్, బాబాఖాదర్‌వలీ, డిప్యూటీ రేంజ్ అధికారులు ఉమారాణి, పద్మ, సెక్షన్ అధికారి ప్రవీణ్ కుమార్, ఫిజికల్ ట్రైనర్స్ అశోక్‌రెడ్డి, కొండల్ రావు, రఫీఉల్లా, అనిల్ తదితరులు పాల్గొన్నారు.